అనుమతి లేకుండా
సభలు పెట్టొద్దు..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో అనుమతులు లేకుండా పబ్లిక్ మీటింగ్‌లు, ర్యాలీలు చేయకూడదని పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆంక్షలు విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, రాళ్లు, తీసుకెళ్లడంతో పాటు రోడ్లపై జనం గుమిగూడటం, లౌడ్ స్పీకర్లు, డీజేలు, మైక్‌లు ఉయోగించడంపై కూడా నిషేధం విధించారు. ఈ ఆంక్షలు 7వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు.

యూకో బ్యాంక్

అబిడ్ సర్కిల్ శాఖ: 5-8-600 to 604, 1వ అంతస్తు, ముబారక్ బజార్, అబిడ్ సర్కిల్, హైదరాబాద్-500001

దిగువ వారికి:

M/s. సునీత బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, # ఇం.నం. 5-2-184/63, సౌత్ సాహేబ్ నగర్ కలాన్, గాంధీనగర్ కాలనీ, వనస్థలిపురం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500070. **M/s. సునీత బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్**, ఫ్యాక్టరీ/యూనిట్: ఇం.నం. 3-92/1, సర్వే నం.49, సదాశివ్ నగర్, నారపల్లి గ్రామం, హైదరాబాద్-88. **శ్రీ గంటా మహేష్ రెడ్డి (హామీదారు) తండ్రి శ్రీ గంటా రాంరెడ్డి**, 4-75, NSR నగర్ కాలనీ, రాగన్నగూడ, హయత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-501510 **మరియు శ్రీ గంటా మహేష్ రెడ్డి (హామీదారు) తండ్రి శ్రీ గంటా రాంరెడ్డి**, ఫ్లాట్ నం. 401, 4వ అంతస్తు, బ్లాక్-బి, స్మార్ట్ సిటీ, ఇం.నం. 8-2-97 to 100, శక్తి నగర్ కాలనీ, హస్తినాపురం, హైదరాబాద్-500074. **Ms. మల్‌రెడ్డి మేఘన (హామీదారు) తండ్రి శ్రీ మల్‌రెడ్డి జైపాల్ రెడ్డి**, 1-90/2, భవానీ నగర్, నాచారం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500076 **మరియు Ms. మల్‌రెడ్డి మేఘన (హామీదారు) తండ్రి శ్రీ మల్‌రెడ్డి జైపాల్ రెడ్డి**, ఫ్లాట్ నం. 401, 4వ అంతస్తు, బ్లాక్-బి, స్మార్ట్ సిటీ, ఇం.నం. 8-2-97 to 100, శక్తి నగర్ కాలనీ, హస్తినాపురం, హైదరాబాద్-500074. **శ్రీ సిద్దం సర్వేశ్వర్ రెడ్డి (హామీదారు)**, ప్లాట్ నం. 63, గాంధీనగర్ సౌత్ కాలనీ రోడ్ నం.2, వనస్థలిపురం, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500070. **శ్రీమతి సిద్దం సునీత (హామీదారు)**, ప్లాట్ నం. 63, గాంధీనగర్ సౌత్ కాలనీ రోడ్ నం.2, వనస్థలిపురం, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500070.

Re: స్థిరాస్తి అమ్మకం కోసం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) క్రింద ముప్పై రోజుల ప్రకటన.

మేము ఖాతాలో మాకు తనఖా పెట్టిన ఆస్తి కొరకు అమ్మకం/వేలం ప్రకటన మేం ప్రచురించబోతున్నామని మీకు తెలియజేస్తున్నాము:

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002)లోని రూల్స్ 5,6,7,8 & 9తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వేలం అమ్మకం. బ్యాంక్ బకాయిలు రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా"** **ప్రాతిపదికన** దానిని విక్రయించు హక్కుతో దిగువ తెలిపిన రుణగ్రహీతల ఖాతాలలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా అధీకృత అధికారి దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

స్థిరాస్తుల వివరణ

రుణగ్రహీత పేరు	బకాయి మొత్తం రూ.	ఆస్తి వివరాలు	కనీస రిజర్వు ధర రూ.	బయానా రూ.	వేలం తేదీ & సమయం
శ్రీ గంటా మహేష్ రెడ్డి తండ్రి శ్రీ జి. రాంరెడ్డి	మా డిమాండ్ నోటీసు తేదీ: **27-09-2023** మరియు స్వాధీనత ప్రకటన తేదీ: **29-11-2023** ప్రకారం **18-09-2023** నాటికి రూ. **2,52,50,818.21** + **30-09-2023** నుండి వడ్డీ మరియు ఛార్జీలు.	నివాసిత ఆస్తి (భూమి మరియు భవనం) విస్తీర్ణం 143.00 చదరపు గజాలు, సర్వే నం.లు 34,35,44,46,47,48,49, 50 సౌత్ ఫ్లాట్ నం.421 వెస్ట్ పార్ట్, AV నగర్ ఫేజ్-I, తుర్కయంజాల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. పరిధిలో ఉన్నది. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.421 ఈస్ట్ పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నం.420, **పశ్చిమం:** 40.00' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.421 వెస్ట్ పార్ట్ యొక్క నార్త్ సైడ్.	రూ. 1,04,43,000/-	రూ. 10,44,300/-	05-03-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు
Mrs. ఎం. మేఘన తండ్రి శ్రీ ఎం. జైపాల్ రెడ్డి	మా డిమాండ్ నోటీసు తేదీ: **27-09-2023** మరియు స్వాధీనత ప్రకటన తేదీ: **29-11-2023** ప్రకారం **18-09-2023** నాటికి రూ. **2,52,50,818.21** + **30-09-2023** నుండి వడ్డీ మరియు ఛార్జీలు.	నివాసిత ఆస్తి (భూమి మరియు భవనం) విస్తీర్ణం 162.00 చదరపు గజాలు, సర్వే నం.లు 34,35,44,46,47,48,49, 50 ఫ్లాట్ నం.421 ఈస్ట్ పార్ట్, AV నగర్ ఫేజ్-I, తుర్కయంజాల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. పరిధిలో ఉన్నది. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.475, **దక్షిణం:** ప్లాట్ నం.420, **పశ్చిమం:** ప్లాట్ నం.421 వెస్ట్ పార్ట్ యొక్క నార్త్ సైడ్ & ప్లాట్ నం.421 వెస్ట్ పార్ట్ యొక్క సౌత్ సైడ్ **ఉత్తరం:** 30.00' వెడల్పు రోడ్డు.	రూ. 1,17,58,000/-	రూ. 11,75,800/-	05-03-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు

ఇ-వేలం తేదీ మరియు సమయం: 05-03-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు (అమ్మకం పూర్తి అయ్యేంత వరకు/ముగిసేంత వరకు ప్రతీసారి 05 నిమిషాలు పొడిగింపుతో)

బిడ్ పెంపుదల: రూ. 50,000/-

తేది: 31-01-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్.

అబిడ్స్ ఫార్చూన్ హోటల్ సీజ్

వ్యభిచార ముఠాల మూలాలపై పోలీసుల ఆరా
లోకంటో వెబ్‌సైట్‌కు నోటీసుల జారీకి సన్నాహాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): ఉద్యోగాలిప్పిస్తానంటూ వివిధ రాష్ట్రాల యువతులను నమ్మిస్తూ వారిని వ్యభిచార వృత్తిలోకి దింపుతున్న ఫార్చూన్ హోటల్ వ్యవహారాన్ని సెంట్రల్ జోన్ పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఫహీల్వాన్‌గా, కాంగ్రెస్ నాయకుడిగా చలామణి అవుతున్న రాంనగర్ అఖిల్‌ను గత నెలలో అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ హోటల్‌ను సీజ్ చేయాలని సెంట్రల్ జోన్ డీసీపీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాలు జారీ చేయడంతో, స్థానిక పోలీసులు, స్థానిక తాసీల్దార్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం హోటల్‌ను సీజ్ చేశారు. ఇదిలాఉండగా.. ఉద్యోగాలంటూ నమ్మిస్తూ పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా యువతులను హైదరాబాద్‌కు రప్పిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పశ్చిమబెంగాల్‌లో అఖిల్‌కు పరిచయమున్న ముఠా నాయకుడు ఎవరు అనే విషయాలపై ఆరా తీసిన పోలీసులు, పలువురు నిందితులను గుర్తించారు. అందులో ప్రధాన నిందితుడు ఎక్కడ దాక్కున్నా పట్టుకురావాలనే పట్టుదలతో సెంట్రల్ జోన్ పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

లోకంటోకు నోటీసులు..!

ఫార్చూన్ రెస్టారెంట్‌లో వ్యభిచారం నిర్వహించడంలో లోకంటో వెబ్‌సైట్‌ను నిర్వాహకుడు ఎక్కువగా ఉపయోగించినట్లు విచారణలో తేలింది. లోకంటోలో ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచి.. విటులను ఆకర్షిస్తూ, ఆన్‌లైన్‌లో డబ్బులు తీసుకుంటున్నారు. ఆ తర్వాతే విటులకు ఒక నంబర్ ఇచ్చి ఫార్చూన్ హోటల్‌కు రప్పించారు. లోకంటో వెబ్‌సైట్ ప్రభావం అమాయకుల జీవితాలపై పడుతున్నదని పోలీసులు భావిస్తున్నారు. దీంతో ఈ వెబ్ సైట్‌కు నోటీసులు జారీ చేసేందుకు న్యాయ సలహాలు తీసుకుంటున్నారు.

ఒక్క ఛాన్స్ ఇప్పిస్తానని..

నాన్నా.. నా జీవితం పాడు చేయకని వేడుకున్నా వినని మారుతండ్రి
హాట్ స్టార్ వెబ్ సిరీస్‌లో ఛాన్స్ ఇప్పిస్తానని నమ్మబలికి లైంగికదాడి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 2 : వావివరుసలు మరిచి కూతురిపై లైంగికదాడికి తెగబడ్డాడు ఓ మారుతండ్రి. సభ్యసమాజానికి తలవంపులు తెచ్చే ఈ దారుణం వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో జరిగింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. చందానగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన కృష్ణారావుతో ఓ మహిళకు 2016లో రెండో వివాహమైంది. అప్పటికే ఆమెకు ఎదిగిన కూతురు, కుమారుడు ఉన్నప్పటికీ.. ఆమెను వివాహం చేసుకున్నాడు. నిన్ను, నీ బిడ్డల్ని బాగా చూసుకుంటానని నమ్మించాడు. జీవితంలో తనకు ఓ తోడు కావాలనుకొని అతడిని పెళ్లాడింది. కొంతకాలంగా భార్యా భర్తల మధ్య అభిప్రాయబేధాలు తలెత్తడంతో వేరుగా ఉంటున్నప్పటికీ.. మాట్లాడుకుంటూనే ఉన్నారు. పడుచు ప్రాయంలో ఉన్న ఆమె కూతురిపై కన్నేశాడు ఆ కామాంధుడు. హాట్ స్టార్ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశాలు ఉన్నాయని.. డైరెక్టర్‌ను ఓసారి కలువాలని కూతురుకు చెప్పి, ఈ నెల 1వ తేదీ మధ్యాహ్నం ఆమెకు ఫోన్ చేశాడు. సాయంత్రం ఆడిషన్స్ జరుగుతున్నాయి.. అమీర్‌పేట ఓయో లాడ్జీలో డైరెక్టర్ ఉన్నారని నమ్మించి.. ఆ యువతిని ఈనెల ఒకటో తేదీ సాయంత్రం తీసుకెళ్లాడు. తీరా అక్కడికి వెళ్లగా.. ఆ రూమ్‌లో డైరెక్టర్ ఎవరూ లేరు. ఆడిషన్స్ లేవు. ఇంటికి వెళ్లిపోదామని



యువతి చెప్పగా.. డైరెక్టర్ టీ తాగడానికి బయటకు వెళ్లారని.. కాసేపట్లో వచ్చేస్తారని చెప్పిన అతడు.. గది తలుపులకు గడియ బిగించాడు. వెంటనే నగ్నంగా మారుతండ్రి మారడాన్ని గమనించిన ఆ యువతి.. నాన్నా నా జీవితాన్ని పాడు చేయకు.. అని రోదించినప్పటికీ ఆ కఠినాత్ముడి మనస్సు కరగలేదు. బలవంతంగా యువతిపై లైంగికదాడికి తెగబడ్డాడు. ఆ తర్వాత బాత్‌రూమ్‌లోకి వెళ్లిన యువతి అక్కడి నుంచే డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫోన్ చేసి ఏడుస్తూ తల్లితో జరిగిన దారుణం చెప్పింది. నిర్ఘాంతపోయిన ఆ మహిళ వెంటనే దివ్యాంగుడైన కుమారుడితో కలిసి ఓయో లాడ్జీలోని రూమ్‌కు పరుగున వెళ్లింది. కూతురి పరిస్థితి చూసిన ఆ తల్లి మనస్సు తల్లడిల్లింది. లైంగికదాడికి పాల్పడ్డ అతడికి దేహశుద్ధి చేశారు. కుమారుడిని కొట్టి.. అతడి ప్లాస్టిక్ కాలును కృష్ణారావు విరగొట్టాడు. అంతేకాదు.. తనపై మహిళా, ఆమె కుమారుడు దాడి చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కృష్ణారావుపై పోలీసులు లైంగికదాడి కేసు నమోదు చేశారు. తనపై దాడి చేశారంటూ కృష్ణారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళతో పాటు.. ఆమె కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగికదాడికి గురైన యువతిని వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీకి ₹21 కోట్ల మోసం

'గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్'
ప్రకటన ఏజెన్సీ నిర్వాహకుడి అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీతో అడ్వర్‌టైజ్‌మెంట్‌కు సంబంధించిన ఒప్పందాలు చేసుకొని.. రూ.21 కోట్లు మోసం చేసిన 'గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' నిర్వాహకుడిని సీసీఎస్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ కథనం ప్రకారం.. ఖమ్మంకు చెందిన వద్దను సునీల్ చింతల్‌లో ఉంటున్నాడు. గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజెన్సీని తన భార్య మృదాలతో కలిసి నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్టీసీ రీజియన్‌కు సంబంధించిన అడ్వర్‌టైజ్‌మెంట్ కాంట్రాక్టును నాలుగేండ్ల కిందట తీసుకున్నాడు. ఆర్టీసీ బస్సులు, ఆర్టీసీకి సంబంధించిన ఇతర ప్రాపర్టీలలో ప్రకటనలు వేసి, ఆయా కస్టమర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశాడు. అయితే, ఆర్టీసీకి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించడంలేదు. దీంతో గత ఏడాది ఆర్టీసీ అధికారులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీఎస్ టీమ్ - 5 ఏసీపీ బి.బాబూరావు నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టింది. సునీల్, అతడి భార్య కలిసి పక్కా ప్లాన్‌తో ఆర్టీసీకి రూ. 21,72,27,395 మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ మేరకు సునీల్‌ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆర్టీఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం కూడా అధికారులు వాహన సేవల కోసం వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి.రమేశ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. అతివేగం ప్రాణాలు తీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొత్తగా లైసెన్స్ పొంది, వాహనాలు నడిపే వారు అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని పేర్కొన్నారు.

ఉద్యోగాలకు సెలవు పెట్టి
కానిస్టేబుళ్ల గంజాయి దందా

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో ఏపీకి చెందిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు ఉన్న ఉద్యోగాలకు సెలవు పెట్టి.. గంజాయి వ్యాపారం చేస్తూ సైబరాబాద్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ జె. ఉపేందర్ రావు కథనం ప్రకారం.. ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన ఊరుటి సాగర్ పట్నాయక్ (32) కాకినాడలోని ఏపీఎస్పీ 9వ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్. తూర్పు గోదావరికి చెందిన పప్పుల శ్రీనివాస్ (35) కూడా అదే బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఒకే బెటాలియన్‌లో కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న సాగర్, శ్రీనివాస్ ఉద్యోగంతో పాటు స్థానికంగా లభించే జీడి పప్పు (కాజు) వ్యాపారం కూడా చేస్తుంటారు. అయితే, ఈ వ్యాపారంలో ఆశించిన లాభాలు రాకపోవడంతో గంజాయి విక్రయిస్తూ అధిక లాభాలు పొందాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ ఇద్దరు కానిస్టేబుళ్లు తమకు ఆరోగ్యం బాగాలేదంటూ ఉద్యోగాలకు సెలవు పెట్టారు. అనంతరం స్థానికంగా గంజాయి కొనుగోలుచేసి, ఎవరికీ అనుమానం రాకుండా కాజు ప్యాకెట్ల నడుమ ప్యాక్ చేశారు. గురువారం రాత్రి ఏపీ నుంచి మారుతీ కారులో గంజాయిని హైదరాబాద్ తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు ప్రగతినగర్ కమాన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ.. అటుగా వచ్చిన ఏపీ కానిస్టేబుళ్ల కారును ఆపి తనిఖీ చేశారు. ఆ కారులో 11 ప్యాకెట్లలో 22 కిలోల గంజాయి లభించింది. దీంతో వారిద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 22 కిలోల గంజాయితో పాటు కారు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌రావు తెలిపారు.

సైబరాబాద్‌లో ఆపరేషన్ స్మైల్ ఎక్స్

నెల రోజుల్లో 718 మందిని కాపాడిన పోలీసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): వెట్టిచాకిరి నుంచి బాలకార్మికులను విముక్తి చేయడంతో పాటు తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, యాచక వృత్తి నుంచి బాలలకు విముక్తి కల్పించడంలో భాగంగా సైబరాబాద్ పోలీసులు గత నెలలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్- ఎక్స్‌లో 718 మంది చిన్నారులను కాపాడారు. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 301 మంది బాలురు, 28 మంది బాలికలు ఉండగా.. 389 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాలబాలికలు ఉన్నట్లు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ విభాగం డీసీపీ సృజన తెలిపారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -ఎక్స్‌లో భాగంగా బాల కార్మికులుగా పనిచేస్తున్న 609 మంది బాలురు, 31 మంది బాలికలకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించామని, దర్పన్ యాప్ ద్వారా తప్పిపోయిన ఒక బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు డీసీపీ వివరించారు. అంతే కాకుండా చెత్త సేకరించే 37 మంది పిల్లలకు సైతం విముక్తి కల్పించినట్లు తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో వృద్ధురాలు అదృశ్యం

కాచిగూడ, ఫిబ్రవరి 2: కాచిగూడ రైల్వేస్టేషన్‌లో వృద్ధురాలు అదృశ్యమైంది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. బోరబండలోని కబీర్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎన్.నిర్మల (60) గుంతకల్ రైల్లో కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఎంఎంటీఎస్ రైలులో బోరబండకు వెళ్లేందుకు ఆమె కుమారుడు టికెట్ తీసుకురావడానికి వెళ్లగా.. అంతలోనే నిర్మల రైల్వేస్టేషన్ నుంచి బయటకు వెళ్లిపోయింది. తల్లి కనిపించక పోవడంతో కలత చెందిన కుమారుడు వినోద్ రైల్వేస్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కొంత కాలంగా ఆమెకు మతిస్థిమితం సరిగ్గా లేదని తెలిపారు. కుమారుడి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★**శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800** Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రః శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★**SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.** NT-319706

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★**టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్,** సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★**చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రః 9392468282, 8333030227. NT-319375

★**ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు** 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

INVESTMENT

★**ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ &** INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

BUSINESS OFFER

★**శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు** డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

★**Profit! Profit! Profit! కల్వకుర్తిలో** రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్రః 9880005588. NT-319804

HOME TUTIONS

★**Class Room and Home Tuitions: 6th** to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★**మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు,** బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★**మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 కే॥; ★కాశీ యాత్ర-**13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

★**29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥;** ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బుద్ధ, కేదార్ యాత్రలకు సంప్రః భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★**కేసర బొమ్మలరామారం, HMDA** లిమిట్స్‌లో గే.క. ఫుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053. NT-319685

★**289 yds. Open Plot for Sale: Mamatha** Nagar, Rd. No. 2, Nagole, Less than 100 mtrs. from Inner Ring Road, Road side bit, Beside Jawed Habib. 9398142972. NT-319824

★**బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో** HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్రః 6309771255 NT-320380

★**Kundanpally Inside ORR Exit 8, Near** Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

★**హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర** కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★**100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA** వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★**షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ** నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ప్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★**వీరభద్ర స్వామి టెంపుల్ దగ్గర వీరన్నగూడెంలో** 180 గజాల ప్లాట్ సిమెంట్ బ్లాక్‌తో బౌండ్రివాల్, 2 గేట్లు & వాటర్ కలెక్షన్‌తో బొంతపల్లి కామన్, గుమ్మడిదల, సంగారెడ్డి. ఫోన్: 9989682521, 9170100500. NT-319814

★**కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల** ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్రః 9880005588. NT-319805

★**Shamirpet, Medchal Dist., 194** Sq.yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA